
స్వచ్ఛందంగా తరలి వచ్చిన అభిమానులకు నమస్కరిస్తున్న వైఎస్సార్ సీపీ దర్శి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి


బూచేపల్లికి అభివాదం చేస్తున్న మహిళలు

# జనసంద్రంగా దర్శి

- జై జగన్, జై బూచేపల్లి నినాదాలతో దద్దరిల్లిన పట్టణం
- వేలాదిగా తరలిన వైఎస్సార్ సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు

**దర్శి/ముండ్లమూరు/కురిచేడు:** వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి దర్శిలో గురువారం నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందినీలకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ దారిపొడవునా దిష్టి తీసి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. రాజంపల్లి ముసి ఆంజనేయస్వామి, రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. క్రేన్ సాయంతో గ్రామస్తులు దారి పొడవునా గజమాలలు వేసి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. అభిమానులు మధ్య ఎర్రని ఎండను కూడా లెక్క చేయకుండా కనుచూపు మేర భారీగా హాజరైన ప్రజలకు అభివాదం చేస్తూ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు తమ వాహనం పైకిఎక్కి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ భారీ జన సమూహంతో కలిసి ముందుకు సాగారు. బూచేపల్లి నివాసం వద్ద క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి హారతులిచ్చి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత గాంధీనగర్‌లో వద్ద కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ ప్రచార రథం ఎక్కిన బూచేపల్లికి గాంధీ నగర్ వాసులు కూడా క్రేన్ సాయంతో గజమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి పార్టీ కార్యాలయం వద్ద నివాసితులు హారతులు లిచ్చి క్రేన్ సాయంతో అక్కడ కూడా భారీ గజమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. దద్దలమ్మ అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి డీఎస్పీ కార్యాలయం వద్ద కూడా స్థానికుల ఘన స్వాగతం పలికారు. నేరుగా గడియారం స్తంభం సెంటర్‌కు చేరుకున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆర్వో కార్యాలయంలో నామినేషన్‌లు దాఖలు చేశారు.

**స్వచ్ఛందంగా తరలి వచ్చిన అభిమానులు**

ఎర్రని ఎండకు కూడా లెక్క చేయకుండా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. దారి పొడవునా జై జగన్.. జై బూచేపల్లి శివన్న అంటూ నినాదాలతో దర్శి గడియారం స్తంభం సెంటర్ దద్దరిల్లింది. దారి పొడవునా నృత్యాలు చేస్తూ కార్యక్రమంలో సంబరాలు అంబరాన్నంటాయి. గడియారం స్తంభం వద్ద డివైడర్‌లపై దారిపొడవునా ఎర్రని ఎండలో నిలుచుని తమ నాయకుని రాకకోసం ఎదురు చూస్తున్న దృశ్యాలు బూచేప్లలి శివప్రసాద్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని స్పష్టం చేశాయి.

**అలరించిన వేషాధారణలు**

ప్రచారంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేషాధారణలు అందరినీ అలరింపజేశాయి. కొండజాతి వేషాధారణలలో చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని సాయి అనే యువకుడు జెండా పట్టుకుని గడియారం స్తంభం పైకి ఎక్కి కూర్చున్నాడు. వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవ ప్రసాద్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్ బాషా, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, నెడ్‌కాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతిశివారెడ్డి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, తుళ్లూరి బాబూరావు, జగన్నాథం మోహన్‌బాబు, వ్యవసాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాకనాటి మహానంద, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.


సైకిలును తుక్కు తుక్కు చేస్తున్న కార్యకర్తలు


కోయ కొమ్ము నృత్యం


స్వచ్ఛందంగా తరలి వచ్చిన అభిమానులతో భారీ ర్యాలీ

## అన్నా రాంబాబుకు బ్రాహ్మణుల మద్దతు


ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో బ్రాహ్మణ సంఘు నాయకులు

**మార్కాపురం:** మార్కాపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబుకు బ్రాహ్మణులు మద్దతు ప్రకటించారు. గురువారం పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. వచ్చే ఎన్నికల్లో దేవుని ఆశీస్సులు లభించి మంచి మెజారిటీతో గెలుపొందాలని ఆశీర్వదించారు. రాంబాబు గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. బ్రాహ్మణ సంఘ నాయకులు గోపాలుని హరిహరరావు, ఆడిటర్ నాగరాజు, మార్కండేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వి.కేశవరావు, ప్రసాద్, శేషసాయి, మహదేవయ్య, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## మొదటి రోజు నామినేషన్లు నిల్

**మార్కాపురం:** మార్కాపురం సబ్ కలెక్టర్ (ఆర్ఓ) కార్యాలయంలో గురువారం 2024 సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా సబ్ కలెక్టర్, ఆర్ఓ రాహుల్ మీనా ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు. ఆర్ఓ కార్యాలయం ఆవరణలో నామినేషన్లు వేసే అభ్యర్థుల కోసం ప్రత్యేక సిబ్బందిని, ప్రత్యేక భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ బాలసుందరరావు, సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై అబ్దుల్ రెహమాన్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్ఓ కార్యాలయంలోకి ఎన్నికల సిబ్బందిని మాత్రమే అనుమతించారు. శుక్రవారం నుంచి నామినేషన్లు వేయనున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఈనెల 22, 25వ తేదీల్లో నామినేషన్లు వేయనున్నారు.


మార్కాపురం: ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఎస్పీ

**నామినేషన్‌ల పర్వానికి సర్వం సిద్ధం**

**గిద్దలూరు రూరల్:** గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించుకునేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధమయ్యారు. గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కేపీ నాగార్జునరెడ్డి శుక్రవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా గ్రామాల్లో ఎన్నికల సందడి తారాస్థాయికి చేరుకుంది. 2019లో వైఎస్సార్ సీపీ అభ్యర్థికి మెజార్టీలో రాష్ట్రంలోనే రెండో స్థానం దక్కింది. 82 వేల మెజార్టీతో అన్నా రాంబాబును గెలిపించుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ప్రస్తుతం వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డిని సైతం అదే స్థాయి మెజార్టీలో గెలిపించుకోవాలని, మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకోవాలని గ్రామీణ ప్రాంత వాసులు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీ పరిధిలోని వైఎస్సార్ అభిమానులు, మహిళలు రైతులు, కార్యకర్తలు నామిషనేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావడానికి సిద్ధమయ్యారు.

## క్లుప్తంగా

### వివాహ వేడుకలో ఎమ్మెల్యే అన్నా, జంకె


వివాహ వేడుకలో ఎమ్మెల్యే అన్నా, జంకె

**కొనకనమిట్ల:** ఓబులరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు రాజాల వెంకట సుబ్బయ్య కుమారుడు వెంకట శ్రీరాములరెడ్డి వివాహ వేడుకల్లో గురువారం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పాల్గొని పెళ్లి కుమారుడు శ్రీరాములరెడ్డికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, కన్వీనర్ మోరా శంకరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎస్.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

### గిద్దలూరులో ఒక నామినేషన్ దాఖలు

**గిద్దలూరు రూరల్:** గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక అభ్యర్థిగా ప్రొద్దుటూరుకు చెందిన ఈఎల్‌వీ సురేష్ బాబు ఎన్నికల బరిలో నిలిచారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తన పోటీకి సంబంధించిన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతికి గురువారం అందజేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం రోజే ఒక నామినేషన్ దాఖలైనట్లు సంబంధిత అధికారులు వివరించారు.

### 43 మంది వలంటీర్ల రాజీనామా


రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

**మార్కాపురం రూరల్:** మార్కాపురం మండలంలోని గజ్జలకొండ, పెద్దయాచవరం, రాయవరం, తిప్పాయపాలెం, ఇడుపూరు గ్రామాలకు చెందిన 43 మంది వలంటీర్లు తమ పదవులకు రాజీనామా పత్రాలను గురువారం ఎంపీడీఓ తోట చందనకు అందించారు. రాజీనామా చేసిన వారిలో రేఖ, సౌజన్య, చిరంజీవి, స్వరూపారాణి, ఓబయ్య, చంద్రశేఖర్, కాశయ్య, గోపి, వెంకటలక్ష్మి, దివ్యరాణి, శిరీష, శ్రీనివాసరెడ్డి, రమణమ్మ, ఇజ్రాయల్, రవి, మునెయ్య, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, ఇమాంసా, మౌనిక, కోటేశ్వరరావు ఉన్నారు.

**పొదిలి రూరల్:** వలంటీర్ల ద్వారా అందుతున్న ఉన్నత సేవలు సహించలేని పచ్చ బ్యాచ్ కుంట్రలు తాళాలేక వలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారు. గురువారం పొదిలి మండలంలో 16 మంది వలంటీర్లు ఎంపీడీఓ గౌసియా బేగానికి తమ రాజీనామా పత్రాన్ని ఇచ్చారు.

## టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ కష్టాలే


పొదిలిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న అన్నా అనూషా, పక్కన వైఎస్సార్ సీపీ మహిళా నేతలు

**పొదిలి రూరల్:** టీడీపీకి ఓటు వేసి మళ్లీ కష్టాలు కొని తెచ్చుకోవద్దని మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కోడలు అన్నా అనూషా అన్నారు. గురువారం పొదిలి విశ్వనాథపురం వైఎస్సార్ నగర్‌లో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారానికి వచ్చిన అనూషాకు స్థానికులు పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరించారు. మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పట్టణ కన్వీనర్ ఎస్కే నూర్జహాన్‌బేగం, సింగారెడ్డి వెంకటేశ్వర్లు, గుంటూరి పిచ్చిరెడ్డి, మోరా అంజిరెడ్డి, దోర్నాల వరలక్ష్మమ్మ, మెట్టు రమణమ్మ, గౌసియా బేగం ఉన్నారు.

## మార్కాపురంలో ఆక్రమణల తొలగింపు


మార్కాపురం: అక్రమ కట్టడాలు తొలగిస్తున్న నగర పంచాయతీ సిబ్బంది


గిద్దలూరు: ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

**మార్కాపురం:** పట్టణంలోని పాతబస్టాండులో రోడ్లకు ఇరువైపులా కాలువలను ఆక్రమించి నేమ్ బోర్డులు, వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న పలువురిపై పోలీసులు, మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టారు. 15 రోజుల క్రితం రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలని వ్యాపారులకు కమిషనర్ కిరణ్ నోటీసులు ఇచ్చారు. మళ్లీ గత వారం కూడా నోటీసులు ఇచ్చినా స్పందించక పోవడంతో గురువారం సాయంత్రం పట్టణ పోలీసుల సహకారంతో ఆక్రమణల తొలగింపు చేపట్టారు. పోలీసు స్టేషన్ నుంచి దోర్నాల బస్టాండు వరకూ రెండు వైపులా రోడ్లను మున్సిపల్ కాలువలను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపార ఆక్రమిత కట్టడాలని, బోర్డులను తొలగించారు. పలువురు మున్సిపల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగగా పట్టణ ఎస్సై రెహమాన్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ఎస్సై రెహమాన్ మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వ్యాపార సంస్థల ప్రతినిధులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తోపుడుబండ్లు, పూలు, పండ్ల వ్యాపారులు, టిఫిన్ బండ్ల వ్యాపారులు రోడ్లపై పెట్టి ట్రాఫిక్‌కు ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని హెచ్చరించారు.

**అక్రమ కట్టడాల తొలగింపు**

**గిద్దలూరు రూరల్:** నగర పంచాయతీ పరిధిలోని గాంధీబొమ్మ సెంటర్‌లో కొందరు వ్యాపారులు రోడ్డు మార్జిన్ దాటి ఆక్రమించడంపై నగర పంచాయతీ అధికారులు గురువారం ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్రమ కట్టడాలు తొలగించారు. కమిషనర్ వి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారులు రోడ్డు మార్జిన్ దాటి వచ్చిన ఆక్రమదారుల నిర్మాణాలు తొలగించారు. ప్రజలకు ఇబ్బంది కరంగా ఉండే వ్యాపారాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. డ్రైనేజీ కాలువను దాటి కొందరు వ్యాపారులు అక్రమంగా వ్యాపారం కొనసాగించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రతి ఒక్కరూ నగర పంచాయతీ నిబంధనల ప్రకారం ప్రవర్తించాలని సూచించారు. రోడ్డు మార్జిన్‌దాటి అక్రమ కట్టడాలు నిర్మించుకున్నవారు స్వచ్ఛందంగా వారే తొలగించుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారి రాజారెడ్డి హెచ్చరించారు.

## సిజేరియన్ సేవలను వినియోగించుకోవాలి

**పెద్దదోర్నాల:** సిజేరియన్ సేవలను ప్రతి మహిళ వినియోగించుకోవాలని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ నాగమహేశ్వరి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నూతన ఆపరేషన్ థియేటర్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. పట్టణానికి చెందిన యువతికి విజయవంతంగా సిజేరియన్ ఆపరేషన్ చేసి పసికందును బయటకు తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం, గురువారం గర్భిణులకు స్కానింగ్, సిజేరియన్ ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు పిల్లలు పుట్టకుండా ట్యూబెక్టమీ ఆపరేషన్లు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలన్నారు. దీని వల్ల ఈ ప్రాంతంలోని నిరుపేద గిరిజన మహిళలు, తదితరులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు గైనకాలజిస్టు డాక్టర్.శివనంద నరావు, మత్తు డాక్టర్ మర్సీ ప్రియాంకను ఆమె అభినందించారు. కార్యక్రమంలో హెడ్‌నర్స్, ఆరోగ్యమిత్రలు సంగటి మణికుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


ఆపరేషన్ చేసి శిశువును తీసి పరీక్షిస్తున్న వైద్యులు

## నారాయణరెడ్డి మృతికి తాటిపర్తి సంతాపం


నారాయణరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

**యర్రగొండపాలెం:** మండలంలోని బోయలపల్లె గ్రామంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొల్లి వెంకటనారాయణరెడ్డి (58) గురువారం మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మృతుడి స్వగ్రామమైన గురిజేపల్లి వెళ్లి భౌతికకాయానికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. నారాయణరెడ్డికి సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి ఉన్నారు.

## టీడీపీ ప్రచారానికి ప్రజలు కరువు


జనంలేక వెలవెలబోతున్న టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ప్రచారం

**కురిచేడు:** టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ప్రచార కార్యక్రమానికి ప్రజలు కరువయ్యారు. టీడీపీ అభ్యర్థి తొలిసారిగా మండల కేంద్రంలో గురువారం ప్రచారం ప్రారంభించింది. ఈ ప్రచారానికి పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు హాజరవుతారని పార్టీ క్యాడర్ అంచనా వేసింది. కేవలం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులతో కార్యక్రమం మమ అనిపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బస్టాండు సెంటరులో ట్రాఫిక్ జాం చేసినా పట్టుమని పది మంది కూడా సంఖ్యాబలం పెరగలేదు. టిడిపి క్యాడర్ మీమాంశలో పడింది. తమ వ్యూహాలు ఫలించవని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని అడ్డుకోలేమని నిర్ధారణకువచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

## వైభవంగా రాములవారి ఊరేగింపు


ట్రాక్టర్‌పై సీతారాముల గ్రామోత్సవం

**బేస్తవారిపేట:** స్థానిక పట్టాభిరామస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతా, రాముల వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి ఊరేగించారు. బాణసంచా కాల్చుతూ, డీజే, కోలాట భజనలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటీ నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మార్కాపురం విద్యార్థికి 5వ ర్యాంకు


బహుమతులు అందిస్తున్న సురేష్‌బాబు

**మార్కాపురం టౌన్:** పట్టణ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ ఇంగ్లీష్ పోటీల్లో 5వ ర్యాంకుతో పాటు జిల్లాస్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ టీఎం శ్రీనివాసబాబు, ఇంగ్లీష్ లెక్చరర్ బి.సురేష్ గురువారం తెలిపారు. గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎస్.వెంకట అంజి రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు, టి.వెంకటరావు జిల్లా మొదటి ర్యాంకును సాధించాడు. 9వ తరగతి చదువుతున్న డి.వెంకటరావు జిల్లా రెండో ర్యాంకును సాధించినట్లు పేర్కొన్నారు. విజేతలైన విద్యార్థులకు గురువారం సురేష్‌బాబు బహుమతులు అందించారు.